Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
3-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 139

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!

## రెండుమూడురోజుల్లో మంత్రివర్గ విస్తరణ!

## కేబినెట్‌లో బెర్త్ కోసం బిజీబిజీగా ఆశావహులు





హస్తినలో కాళ్లకు బలపం కట్టుకొని చక్కర్లు

మంత్రివర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం లేనట్టేనా?

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డికి చోటు దక్కేనా?

రంగారెడ్డి రాజీనామా ప్రస్తావన ఎందుకు తెచ్చారు?

అవినీతి ఆరోపణలే రంగారెడ్డికి శాపమా?

సీనియర్లతో రంగారెడ్డి వ్యవహారశైలి ఎలా ఉంటుంది?

“ తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. రెండుమూడురోజుల్లోనే పూర్తిస్థాయి కేబినెట్ కొలువుదీరే ఛాన్స్ ఉంది. కేబినెట్‌లో అవకాశం కోసం ఆశావహులు తమ ప్రయత్నాల్లో బిజీ అయిపోయారు. హైదరాబాద్ నుంచి హస్తినకు కాలుకు బలపం కట్టుకొని చక్కర్లు కొడుతున్నారు. కొందరు ఎమ్మెల్యే ఢిల్లీలోనే మకాం వేసి ఏఐసీసీ పెద్దల ఆశీస్సులు అందుకునేందుకు తెగ ప్రయాస పడుతున్నారు. మంత్రివర్గంలోకి కొత్తగా నలుగురు చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్?జిల్లా నుంచి సుదర్శన్?రెడ్డి, నల్గొండ జిల్లా నుంచి కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్?నగర్?జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్?జిల్లా నుంచి గడ్డం వివేక్‌కు అవకాశం దక్కొచ్చు అని చెబుతున్నారు. అయితే రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం పట్ల సీనియర్లు ఆగ్రహంతో ఉన్నారు. ఇక్కడ కాదు ఢిల్లీలో తేల్చుకుంటామంటూ నేతలంతా ఏకతాటిపైకి వచ్చి హస్తిన బయల్దేరి వెళ్లారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తమ జిల్లాకు మంత్రివర్గంలో చోటు దక్కడం లేదని ఉమ్మడిరంగారెడ్డి నేతలు కాంగ్రెస్ అధిష్ఠానంపై గుర్రున ఉన్నారు. మాకూ ప్రాతినిధ్యం కావాల్సిందేనంటూ ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా నేతలను ఆయన ఏకతాటిపైకి తెచ్చారు. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, టి.పీసీసీ ఉపాధ్యక్షుడిగా ఉండి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన తనకు మంత్రివర్గంలో ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. అయితే మంత్రిపదవి కోసం అన్ని అర్హతలు ఉన్నా పార్టీ అధినాయకత్వం జాప్యం చేస్తోందని, ఎమ్మెల్యే టికెట్ విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరించారని మల్‌రెడ్డి కాసింత అసంతృప్తితో ఉన్నట్టు వినికిడి. సామాజిక సమీకరణల మూలానా మల్‌రెడ్డి రంగారెడ్డికి చోటు దక్కకపోవచ్చనే ఊహాగానాలు విన్పిస్తున్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి మధ్య తీవ్రమైన

- మిగతా 2వ పేజీలో



## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన

2లో

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు



2లో

## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన



మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

గుజారత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు

జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు.

2లో


## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

నేటికి వాయిదా వేసిన హైకోర్టు

ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి

2లో






## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం

నూతన ఆవిష్కరణలకు ఏపి హబ్ కావాలి

పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు...



# కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

పోటీ నెలకొని ఉన్నట్లు లీకులు ఇస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని మల్‌రెడ్డి గట్టిగా పట్టుబడుతున్నారు. సామాజిక సమీకరణాలే అడ్డొస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, అదే స్థానంలో వేరొకరిని నిలబెట్టి గెలిపిస్తానని, వారికి మంత్రి పదవి ఇవ్వాలని ఓ సభలో రంగారెడ్డి చెప్పారు. తనకు పదవులు ముఖ్యం కాదని, తన ప్రాంత అభివృద్ధే ధ్యేయమని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల పట్ల పార్టీ నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదనే అభిప్రాయం వెల్లడైంది. అలాగే అనేక కష్టనష్టాలకోర్చి ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీని



కాపాడిన ఘనత మల్‌రెడ్డి కుటుంబానిదేనని, ఆయనకు మంత్రిపదవి ఇవ్వడం సబబేనన్న వ్యాఖ్యలూ వినబడ్డాయి. రాష్ట్ర రాజకీయాల్లో మల్‌రెడ్డి రంగారెడ్డిది కొంత విభిన్నమైన పాత్రే. మలక్‌పేట ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ఆయన అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూనే ఉన్నారు. తోపుడు బండ్ల దగ్గర కూడా ఆయన వసూళ్లు చేశారన్న ఆరోపణలు రంగారెడ్డిపై ఉన్నాయి. ఇదే కాకుండా పార్టీ పట్ల, సీనియర్ నేతల పట్ల విధేయుడిగా వ్యవహరించకపోవడం ఆయనకున్న మైనస్. సీనియర్ నాయకులను కూడా ఏకవచనంతో పిలుస్తారన్న విమర్శ రంగారెడ్డిపై ఉంది. అలాగే అసెంబ్లీ టికెట్ కోసం పార్టీ అధిష్ఠానాన్ని బెదిరించిన ఘటనలు ఆయన్ని పార్టీలో వెనక్కి నెట్టాయి. మహేశ్వరంలో కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓడిపోవడం, 2019 ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నుంచి బీఎస్పీ టికెట్‌పై పోటీ చేసి ఓడి, తిరిగి కాంగ్రెస్‌లో చేరడం ఆయన దుందుడుకు స్వభావానికి నిదర్శనమంటారు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

**గజ్వేల్,(క్రైమ్ మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమవేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు

# సహకరించండి

'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి.

# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన



(మొదటి పేజీ తరువాయి)

అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన

ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పౌరవిమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకరించింది. భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు రావడంపై జిల్లా వాసుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పరిగణలోకి తీసుకుంది. పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించింది. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం, పౌర టర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ , ఇతర మౌళిక వసతులను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఏఐఎఫ్ డైరెక్టర్ లేఖ రాసింది.మరోవైపు.. వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు ఉండకూడదనే నిబంధన రద్దయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (హెచ్ఏఐఎల్)ను నిర్వహిస్తున్న జీఎంఆర్ సంస్థతో ఒప్పందం అనంతరం ఈ నిర్ణయం జరిగిందని పేర్కొన్నది. రాష్ట్రంలో మరో రెండు విమానాశ్రయలు నిర్మాణం కానుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

### సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## పరిసరాల్లో నిర్మాణాలపై ఆంక్షలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అక్కడ అనేకులను ఖాళీ చేయించిన ప్రభుత్వం తాజాగా మూసీ పరిసరాల్లో నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. మూసీ పరిసరాల్లో ప్రణాళికా రహిత నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నలుగురు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జేఎండీ, డీటీసీపీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎ÷-లానర్, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు బఫర్‌జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. 50 నుంచి 100 మీటర్ల వరకు కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. మాస్టర్ ఎ÷-లాన్ ఖరారయ్యే వరకు, కమిటీ- క్లియర్ చేసేంత వరకు ఏవిధమైన కొత్త అనుమతులు ఇవ్వకూడదని ప్రభుత్వం ఆదేశించింది. మూసీకి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసింది.

## ఖాళీ జాగాలో చెట్లు పెరుగుతే అడవి అవుతుందా

### హెచ్‌సియూ భూముల్లో ఇంచు కూడా తీసుకోలే: జూపల్లి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్‌సీయూలో చెట్లు- పెరిగితే అడవి అయిపోతుందా అని ప్రశ్నించారు. ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు- పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీ-కి ఇచ్చారని తెలిపారు. 400 ఎకరాల భూమి వెనక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు..

# రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

## భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్

## ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోల్ల శ్రీనివాస్ ఆరోపణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ-ని విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు-పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు- హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ- విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి



రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు. ఇదిలావుంటే ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ-లో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటు-న్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీ లోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ- స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిందని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు.

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం : వాతావరణశాఖ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు .

## మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

### ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

## హార్ట్ బ్రేకింగ్.. హెచ్‌సీయూ భూముల వివాదంపై అనసూయ కామెంట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్‌సీయూ విద్యార్థులకు పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.




## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

### అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం

### కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷-లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷-లాంట్ వలన



రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగిరిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి మళ్లీ నిధులు తీసుకువచ్చారు.. వైసీపీ పరిస్థితి చూస్తే జాలేస్తుంది.. వాళ్లు పని చేయరు.. ఇంకొకరిని పని చేయనివ్వరు.. సిబిజి ప్లాంట్ కి వైసీపీ నాయకులు అడ్డుపడొద్దు.. అడ్డుపడే వాళ్ళ పేర్లు రెడ్ బుక్ లోకి ఎక్కుతాయి.. సైకో పాలనకి తెలుగుదేశం పార్టీ తగ్గేదే లేదని ఆనాడే చెప్పా.. 94 శాతం సీట్లలో ఎన్డీఏ కూటమిని గెలిపించారు.. త్వరలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని లోకేష్ వెల్లడించారు.

# చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

**ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించచడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి.**




లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్ధం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల

కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్ధం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు.

తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

## ఎడిటోరియల్



# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

**సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులోదగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి.**

తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు.తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుభరోసా, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఏ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వాలి.


(ఆధ్యాత్మిక చింతన)

## జీవకోటిని కాపాడుకోవాలి!

మనిషితో పాటు కోటానుకోట్ల జీవరాశి ఈభూమ్మీద నివసిస్తోంది. ఇది ప్రకృతి ధర్మం. మనతో పాటు ఇవ మనుగడ సాగిస్తేనే మనకు కూడా జీవిక సాధ్యం. ఈ ప్రపంచంలో అనంత ప్రాణకోటి ఉంది. మనిషి తను బతుకుతూ.. తనపరిసరాలను బతికించుకోవాలి. తోటి జీవకోటిని కాపాడుకోవాలి. లేకుంటే మనమనుగడ కూడా ప్రశ్నార్థకం కాగలదు. జీవకోటిలో తెలివితేటలున్న మనిషి మాత్రం అనుకున్నదే తడవుగా ఫలితం వెంటనే కనబడాలని చూస్తాడు.పశు పక్ష్యాదులు, ఎడారుల్లో సంచరించే జీవులు, ఉభయచరాలు ఎంతో ఓర్పు, సహనంతో కాలం వెళ్ళ బుచ్చుతాయి. ముమ్ముందు కాలం అనుకూలంగా ఉంటుందన్న ఆశతో ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకొని జీవిస్తాయి. ఒక పేదవాడు తన ఇంటిముందు ఓ మొక్క నాటాడు. కొన్ని రోజులకు అది పెరిగి పెద్దదయింది. అది పండ్లు ఇచ్చి ఆకలి తీర్చుతుందని ఆశపడ్డాడు. చాలా రోజులు ఎదురు చూశాడు. కాని, అలా జరగలేదు. తగినంత ఆహారం అందక శరీరంతోపాటు మనసూ బలహీనపడింది. ఫలితంగా, అతడి నిరీక్షణ– కాలాన్ని మరింత పొడిగించిన భావన కలగజేసింది. విసుగు తెప్పించింది. కోరిక నెరవేరలేదని అతడిలో కోపాగ్ని రగిలింది. విచక్షణా జ్ఞానం కోల్పోయాడు. పూత, కాత రెండూ లేని చెట్టు ఎందుకని దాన్ని నరికివేశాడు. మరుసటి రోజు తెల్లవారి లేచి చూస్తే పడిపోయిన చెట్టుకు ఒక పువ్వు పూసి ఉంది. ఆ సన్నివేశం చూశాక అతడిలో దుఃఖం పొంగు కొచ్చింది. ఆ చెట్టును పట్టుకుని విలపించాడు. తొందరపడ్డానని బాధపడ్డాడు. జీవితం ఇలాగే అనూహ్య తీర్పునిస్తుంది. కారణం, అది నిత్యనూతనం. అందువల్లే 'ఫలితం పని చేసేవాడి చేతిలో లేదు. అది కాలపురుషుడి నిర్ణయం' అని గీత చెబుతుంది. కాలనికి అనుగుణంగా మనం కూడా ముందుకు సాగాలి. అప్పుడే ఫలితం వస్తుంది.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు


## జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు




**రా**ష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి.అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, 4 డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ఏడాది పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరుకొనే అవకాశం ఉంటుందని తెలిపింది. ఎండవేడిమికి మధ్యాహ్నం ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. ఉదయం 7గంటల నుంచే ఎండ చురుకుమంటోంది. 11 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితిలేదు. మధ్యాహ్నం మూడు గంటలవరకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇంట్లో ఉన్నా తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. పగటి ఉష్ణోగ్రత పదిరోజులు గా 39నుంచి 40డిగ్రీలమధ్య నమోదుకావడంతో నిప్పుల కొలిమిగా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతలపానియాల విక్రయాలు ఊపందుకుంటున్నాయి. ఆదిలాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన రంజన్లను విక్రయిస్తుండడంతో ప్రజలు కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కూలర్లకు గిరాకీ పెరిగింది. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పగటిపూట అవసరమైతే తప్ప బయట తిరగొద్దు. శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దు. డీహైడ్రేషన్‌కు గురవకుండా మంచినీటిని అధికంగా తీసుకోవాలన్నారు. కాటన్ దుస్తులనే ధరించాలి. ఎండలో ప్రయాణించాల్సి వస్తే ముఖానికి రుమాలు కట్టుకోవాలి, టోపీలు, చలువ అద్దాలు, గొడుగు, హెల్మెట్ ధరించాలి. పంచదార, మజ్జిగ, నిమ్మరసం, ఉప్పుకలిపిన నీటిని తరుచూ తాగాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

# బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాని రవికుమార్ నియామకం

**బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డ పట్లోళ్ల కార్తిక రెడ్డి.**





గండిపేట్(క్రైం మిర్రర్): కష్టకాలంలో బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం బిజెయంసి బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గంగాని రవికుమార్ నియమించి నియామకం పత్రం అందించి అభినందించడం జరిగిందని పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి గంగానే రవికుమార్ ను శాలువాతో సత్కరించారు. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు ఇది ప్రజా పాలన కాదు ప్రజలను హింసించే పాలనని అన్నారు. ఒక వైపు పేదల ఇండ్లను వదలరు, మరోవైపు పక్షుల గుళ్లను వదలరు, ఇందిరమ్మ రాజ్యంలో అ ప్రకటిత ఎమర్జెన్సీ కనిపిస్తుందని విధ్వంసమే మీ ఎజెండనా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అర్ధరాత్రి బుల్డోజర్ లు ఎందుకు నడుస్తున్నాయి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై జరిగిన దానిని ఖండిస్తున్నాము, పాలన చేతకాక భూములను అమ్మి జీతాలు ఇవ్వాలని చూస్తున్నా ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉండడం మన దౌర్భాగ్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఒక గుంట భూమి కూడా అమ్మకుండా చూస్తాం అని చెప్పి నేడు యూనివర్సిటీ భూములు ఎలా అమ్ముతున్నారని ప్రశ్నించారు. ఈరోజు భూములను కాపాడాలని నిరసన చేస్తున్న విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి రాష్ట్రంలో ఒక నిర్బంధ కాండ కొనసాగిస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూముల వేలం పక్రియను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, విద్యార్థుల మీద పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దుక్షర్య వల్ల పరిపాలన చేతకాక పోవడం వల్ల హైదరాబాదులో రియల్ ఎస్టేట్ పడిపోయింది అన్నారు. భారత రాష్ట్ర సమితి 25 ఏళ్ల రజతోత్సవ మహాసభ ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగబోతుందని బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్ళు అయిన సందర్భంగా భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని అన్నారు. నాడు కెసిఆర్ పాలనలో సాగునీరుకు త్రాగునీరుకు, కరెంట్ కి ఎలాంటి కష్టం లేకుండా ఉన్నారని, ప్రజలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో హారిగోశలు పడుతున్న తీరు మనం చూస్తూనే ఉన్నామని తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కెసిఆర్ ఎందుకు పోగొట్టుకున్నామా అనే బాధ ప్రజలలో బలంగా ఉందని మరోసారి కేసీఆర్ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని కార్తీక్ రెడ్డి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కార్యనిర్వహక కార్యదర్శి గంగాని రవికుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కార్యనిర్వాహక కార్యదర్శి పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, పట్టోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నా మీద విశ్వాసంతో నాకు బాధ్యతలు అప్పజెప్పినందుకు నిజాయితీగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని రాబోయే ఎన్నికలలో పట్లోళ్ల కార్తిక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామనిన్నారు. ఈ బాధ్యతలు అప్పజెప్పడానికి సహకరించిన బి జె యం సి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సుధాకర్, పాండు, శాంతి కుమారి నాయక్, మురళి, పెంటయ్య యాదవ్, వినోద్, మహేష్, రాజ్ కుమార్, ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి మురళి, సిహెచ్ రాజు, హరికృష్ణ, ఉదయ్, సాయి, కాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సేవే పోలీసుల లక్ష్యం

### మద్దిరాల ఎస్ఐ వీరన్న

క్రైమ్ మిర్రర్ మద్దిరాల: పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా అని ఎస్సై వీరన్న అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా ఎస్పీ సార్ నర్సింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతు మొట్టమొదటగా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గుమ్మడవెల్లి లో చేయడం జరిగిందని యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు. యువత పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్ పోర్ట్, వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు. మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాలని, గంజాయి,మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లు పడితే జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ మల్లయ్య,స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి సంబంధించి బిజెపి నేతలు ఫైర్

### సన్న బియ్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత...?

### రేషన్ షాప్ నిర్వాహకులు మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి

### వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వంశీ రెడ్డి




కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి సంబంధించి బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వం పైన ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి వాటా ఎంతనో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రేషన్ షాపులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూన్న రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారుడుకు కేంద్ర ప్రభుత్వం 20కిలోలు, రాష్ట్రం ప్రభుత్వం 4 కిలోలు అందజేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం అంత మేమే ఇస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతుంది అని అన్నారు. ఇప్పటికైనా రేషన్ షాప్ నిర్వాహకులు మోడీ చిత్రపటాన్నీ ఏర్పాటు చేయాలి అని లేదు అంటే తానే ప్రతి రేషన్ షాప్ లో ఏర్పాటు చేస్తాం అని హెచ్చరించారు. మరో వైపు హెచ్.సి.యూ ఘటన పైన కూడా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా రాష్ట్రాలకు పర్యావరణ విపత్తులు గురించి గంటలు గంటలు మాట్లాడుతున్నాడని ఇక్కడ చెట్లు నరికితే తప్పు కదా అని విమర్శించారు. ప్రజలు కూడా ఈ విధ్వంసానికి ఎదురు తిరిగి కలిసిగట్టుగా పోరాడాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, గోపాల్ రావు, రేపన్ రాజు, రవి, రామకృష్ణ, జయశ్రీ, రేణుక, సందీప్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గానుగుపల్లి లో నకిలీ మద్యం తయారీ గుట్టు రట్టు....

### మద్యం తయారీకి ఉపయోగించే 1500 లీటర్ల స్పిరిట్ స్వాధీనం...



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి పరిధిలోని గాను గుపల్లి లో పండ్ల వ్యాపారం చేసే రమేష్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్కోర్స్ పోలీసులు బుధవారం రైడ్... నిర్వహించి మద్యం తయారు చేసే ముఠా గుట్టును రట్టు చేశారు. వారి నుండి మద్యం తయారుకి సంబంధించిన 1500 లీటర్ల స్పిరిట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ స్పిరిట్.... కనగల్ మండలంలోని యడవల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ నేత భార్గవ్ ఇంట్లో టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి... కీలక నిందితులు భార్గవ్, రమేష్ లను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన పోలీసులు.. నకిలీ మద్యాన్ని బ్రాండెడ్ బాటిల్స్ లో నింపి కొన్నేళ్లుగా తాము తయారుచేసిన మద్యాన్ని తయారు చేసిన మద్యాన్ని బెల్టు షాపులకు, వైన్స్ లకు సరఫరా చేస్తున్నట్టు లక్షలకు లక్షలు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పోలీస్ ల ఆదినంలో ఉన్న భార్గవ్ రమేష్ ద్వారా పూర్తి సమాచారాన్ని జిల్లా ఎస్పీ తెలుసుకోనున్నారు.



# అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవం

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని ఎడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాల యందు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు.విద్యార్దుల ప్రదర్శించిన నృత్యాలు నాటికలు తల్లిదండ్రులను గ్రామస్థులను బాగా ఆకట్టుకున్నాయి. ఈనాటి కార్యక్రమంలో టీయూటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామర శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయటానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు మిట్టగడుపుల రాంమ్మోహన్,ఎస్కే సైదులు ఏక స్వామి,అబ్రహం,బయ్య దేవేందర్,కలమ్మ, ఉమ,దాతలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 145, 163 లో నిర్మాణ అనుమతులు ఇవ్వండి

### మేడ్చల్ కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్ 145, 163 పార్ట్ లలో ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు జారీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును బుధవారం కలిసి కోరారు. గత మార్చి నెల నుంచి ఇక్కడి సర్వే నంబర్ లలోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీ కాలనీ, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, ఎస్.ఎస్.కాలనీ లలో గత నలభై ఏళ్లు కిందటనే లే అవుట్ చేసి ఇళ్ల స్థలాలు గా అభివృద్ధి చేసారని అప్పటి నుంచి గత మార్చి నెల వరకు ఇళ్ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి వరకు అనుమతులను జారీ చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెల నుంచి ఇంతవరకు ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులను మంజూరు చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు కలెక్టర్ వద్దకు ఫైల్ పంపుతున్నారని, అకస్మాత్తుగా అనుమతులను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా లేని సమస్యలు అకస్మాత్తుగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

# అర్హులైన ప్రజలకి నూతన రేషన్ కార్డులు : వేముల వీరేశం




చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలంలోని పట్టణ కేంద్రం, పెద్ద కాపర్తి గ్రామాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రజలకి నూతన రేషన్ కార్డులు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందనివివరించారు. అర్హులైన వారు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణ నాయక్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎంపీఓ సత్యనారాయణ,ఆర్ ఐ జానీ షరీఫ్, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం,టెంపుల్ చైర్మన్ చైర్మన్ ఓర్సు రాజు కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కనకదుర్గ గుడి చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, అంతటి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు జడల పూలమ్మ, రేముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, ఎస్.కె ఇబ్రహీం,బట్టు ఐలేష్,చెరకుపల్లి శ్రీశైలం,కొసనం అశోక్, ఏరుపుల పరమేష్, నీలకంఠం లింగస్వామి,మిర్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో నీళ్లు లేక అల్లాడుతున్న ప్రజలు

### కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్

### జలమండలి జీఎం, మేనేజర్‌లకు వినతదిపత్రం అందజేత



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీళ్లు లేక ప్రజలు అల్లాడుతున్నారని ప్రజలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. బుధవారం వాటర్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్, మేనేజర్‌లకు నీటి సమస్యపై బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి.రాముడుయాదవ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో నీటి దాహార్తిని తీర్చాలని నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కారం చూపాలని, వేసవి కాలం రాకముందే నీటి సమస్య ఏర్పడడం వారానికి ఒకసారి కూడా వచ్చే పరిస్థితి కనపడడం లేదు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న బోర్లు అప్పుడే ఎండిపోయాయి వాటర్ ట్యాంకర్లు కొని పోయించుకునే పరిస్థితి సామాన్య మధ్యతరగతి వారికి లేదని, రోజు తప్పి రోజు ఖచ్చితంగా నీళ్లు ఇవ్వాలని, ప్రజలకి నీళ్ల సమస్య తలెత్తకుండా రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా నీళ్లు రెగ్యులర్ గా ఇవ్వాలని వారు అన్నారు. మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి మున్సిపల్ కార్పొరేషన్ లో ఉందని నీళ్లు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని, వారి బాధ అధికారులకు అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ సర్కార్ మిషన్ భగీరథ తో త్రాగు నీటి కష్టాలు తీర్చిందని ,మండువేశంలోనూ నీటి కష్టాలు లేకుండా తాగునీటి కష్టాలు తీర్చిందని గుర్తు చేశారు. నాలుగైదు సంవత్సరాల నుంచి లేని సమస్య మళ్లీ మొదలైందని వారం పది రోజులకు ఒకసారి నల్ల నీళ్లు వస్తున్నాయని ప్రజలు నల్ల నీరు ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తున్నారని అన్నారు. నగర జనాభాకు అనుగుణంగా ప్రణాళిక లేకపోవడం ఇదొక కారణమని, ఇప్పుడే ఇలా ఉంటే మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలలో తమ పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి వాటర్ సమస్య లేకుండా రోజు విడిచి రోజు నీళ్లు సక్రమంగా విడుదల చేయాలని అధికారులను కోరారు. మున్సిపల్ కమిషనర్, జలమండలి అధికారులకు సమన్వయం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. వాటర్ సమస్య ఇదేవిధంగా కొనసాగితే రాబోవు రోజులలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్, వెంకటేష్,గంగాని రవికుమార్, సుధాకర్, శాంతి, పాండు,మురళి,పెంటయ్య యాదవ్, వినోద్,మహేష్, రాజ్ కుమార్, ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి,మురళి, సిహెచ్ రాజు, హరికృష్ణ, ఉదయ్,సాయి, కాంత్, తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైదర్షాకోట్‌లో శివసాయి చలివేంద్రం ఏర్పాటు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మండుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. హైదర్షాకోట్‌లోని శ్రీ శివసాయి ఇంజనీరింగ్ వర్క్‌షాప్ వద్ద శివసాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.యాదయ్య, కస్తూర్బా ట్రస్ట్ మూర్తి, శ్రీనివాస్, నాయకులు టింకురెడ్డి, పూర్ణం, నర్సింగ్‌రావుముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, పూలపల్లి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్య ఘర్షణ

### ఒకరిపై ఒకరు దాడులు

గండిపేట్(క్రైం మిర్రర్): ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేందనగర్ డైరీ ఫామ్ చౌరస్తాలో పది మంది యువకులు ఘర్షణ పడుతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకోని వారిని ఆపేందుకు ప్రయత్నిస్తే వారిపై సైతం తిరగబడ్డారు. పోలీసులపై దాడి చేస్తూ బూతులు తిడుతూ వీరంగం సృష్టించారు. పోలీసులు ఐదుమందిని అదుపులోకి తీసుకోవడంతో మరో ఐదుమంది పరారైయ్యారు. వారిపై 132 రెడ్ విత్3(5) సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### తెలంగాణ హై కోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కు అభినందనలు తెలిపిన అడ్వొకేట్ పాదం తిరుపతి....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన తెలంగాణ హై కోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ బార్ ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపొందిన జగన్ ని ఉపాధ్యక్షునిగా గెలుపొందిన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలిపిన అద్వకేట్ పాదం తిరుపతి ఈ కార్యక్రమంలో హై కోర్టు అద్వకేట్స్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యుడు ఏజీపీ వెల్ముల భరత్ కుమార్ గారు పాల్గొన్నారు.



## చౌటుప్పల 14వ వార్డులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



### మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల 14వ వార్డులో షాప్ నెంబర్ 41 చౌక ధరల దుకాణం వద్ద బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా ప్రారంభించి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉండే ప్రభుత్వం అని అందులో భాగాంగానే సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్కాల రవి గౌడ్, పబ్బు శ్రీకాంత్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సెక్టార్ స్థాయి మీటింగ్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని జగిత్యాల అర్బన్, రాయికల్ సెక్టార్ స్థాయి మీటింగ్ కి జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత హాజరు కావడం జరిగింది. ఈ మీటింగ్ లో సిడిపిఓ మమత మాట్లాడుతూ ఎండాకాలం కాబట్టి గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది. ప్రి స్కూల్ పిల్లల అటెండెన్స్ పెంచాలని తెలపడం జరిగింది. ప్రతిరోజు సెంటర్ ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు అంగన్వాడీ సెంటర్ నిర్వహించి తరవాత లబ్ధిదారుల గృహ సందర్శన చేసి అవగాహన కల్పించాలని తెలపడం జరిగింది. లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి కరెక్ట్ గ్రోత్ తీసి ఆకలి పరీక్ష చేసి మెడికల్ అసెస్మెంట్ చెప్పించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, సెక్టార్ సూపర్వైజర్ లు, టీచర్ లు పాల్గొనడం జరిగింది.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ రాజశేఖర్ రాజు



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం రాత్రి 10 గంటలకు చైతన్యనగర్ బోటింగ్ పార్కు, రైల్వే స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వాహన చోదకుల మద్యం సేవన పరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్), గంజాయి దొంగరవాణా నిరోధక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా, యువతకు కౌన్సెలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. దాడుల సమయంలో 21 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆర్ టి సి సేవలపై ప్రయాణికుల నుండి సర్వే



**కోదాడ ఏప్రిల్ 02 ( క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి, లాంటి అనేక సంస్కరణలు చేపట్టింది. తాజాగా సేవలను మరింత మెరుగుపరుచుకునేందుకు ప్రయాణికుల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఈ సర్వేను కోదాడ డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు గారు కోదాడ బస్ స్టేషన్ నందు పర్యవేక్షించారు. మీరు ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు? మీరు ప్రతి నెల ఎన్నిసార్లు ప్రయాణిస్తారు? ఆ రూట్లో బస్సుల కొరత ఉందా? ఎలాంటి రకమైన బస్సులు కావాలి? ఏ సమయానికి కావాలి? బస్సు పాసులు కావాలంటే ఏ పద్ధతిలో కావాలి? ఇలా పలు రకాల అంశాలతో చరవాణిలో పొందుపరిచిన ప్రశ్నావళి ప్రకారం అభిప్రాయాలను సేకరిస్తుంది. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ %ూ%. నాగశ్రీ గారు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

[illegible] తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) బుధవారం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో, అదేవిధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రారంభించారు. లబ్ధిదారులకు సన్నబియ్యం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, "రేషన్‌లో అందించే దొడ్డు రకం బియ్యం ప్రజల ఆహారానికి అనువుగా లేకపోవడం వల్ల కొందరు దుర్వినియోగం చేసి లాభం



పొందుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ నిధులు వృథా అవుతుండటమే కాకుండా, పేదలకు ప్రయోజనం లేకుండా పోతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం కృషి చేసే పార్టీ అని మరోసారి నిరూపితమైంది" అని అన్నారు.అలాగే, ప్రజా పాలన ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్లాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సిద్ధూనాయక్, నాగునాయక్, డి.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్ రెడ్డి



ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్: తెలంగాణ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, గీతా పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సరూర్‌నగర్ లోని వారి నివాసానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పల్లె రవికుమార్ గౌడ్ నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అనంతరం పల్లె రవికుమార్ గౌడ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, బడేటి సత్యనారాయణ గౌడ్, నరేష్ గౌడ్, బాదేపల్లి పులిరాజు గౌడ్, ఆదిరాల రమేష్, తీగల శ్రీనివాస్, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

## టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందన

## మంచి ఆలోచనని టీడబ్ల్యూజేఎఫ్ కు కలెక్టర్ అభినందనలు

## అదనపు కలెక్టర్ శ్రీజాకు జాబితా ఇవ్వాల్సిందిగా సూచన

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి నేతలు సయ్యద్ ఖదీర్ దువ్వా సాగర్ కూరాకుల గోపీ ఆవుల శ్రీనివాస్ వేగినాటి మాధవ్ షేక్ జానీపాష మధుశ్రీ దేవేందర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు అర్షద్ గణేశ్ ఫయాజ్ జాకీర్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.




# భారతదేశం తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## కుల్కచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: భారతదేశం తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కుల్కచర్ల మండలం గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ సూచించారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో ఆయుధ సంపత్తితో గోల్కొండ ఫోటోతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటను జయించి బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించారని వారు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో అమలుపరిచి బీసీలకు న్యాయం చేయాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, కుల్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాలే నారాయణ గౌడ్,మాలే వెంకటయ్య గౌడ్,దళిత సంఘాల నాయకులు నాగని వెంకట్రాములు,విజయ్ గౌడ్, శివ కుమార్ గౌడ్, రామచంద్రయ్య గౌడ్, అమృతయ్యా గౌడ్,అశోక్ గౌడ్,వెంకటేష్ గౌడ్,పెంటయ్య గౌడ్,వెంకటయ్య గౌడ్,గౌడ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో బీసీలకు అవకాశం కల్పించాలి

## బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయాన్ని పాటించాలి

**వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్:** క్రైమ్ మిర్రర్ కుల్కచర్లబీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన బీసీలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ సూచించారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో 2004 సంవత్సరం నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలలో ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పటివరకు పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్కసారి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మంత్రివర్గంలో స్థానం కేటాయించకపోవడం చాలా బాధాకరం,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రా రెడ్డి పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2004 నుంచి 2013 వరకు రెండుసార్లు మంత్రిగా, తెలంగాణ స్వరాష్ట్రంలో 2019 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేయడం జరిగిందని ఆయన అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గంలో పట్నం మహేందర్ రెడ్డి పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2014 నుంచి 2018 వరకు 2023 లో ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు మంత్రిగా పనిచేయడం జరిగిందని,అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి



ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి శాసనమండలి చీఫ్ విప్ గా కొనసాగుతున్నారని తెలియజేశారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సిహెచ్ మల్లారెడ్డి 2019 నుండి 2023 వరకు మంత్రిగా పనిచేయడం జరిగిందని,జిల్లా నుండి పట్నం సునీతా రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్గా రెండుసార్లు, ప్రస్తుత వికారాబాద్ జిల్లా నుండి ఒకసారి జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేయడం జరిగిందని,గత రెండు దశాబ్దాలుగా అత్యధిక బీసీ జనాభా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి బీసీల భాగస్వామ్యం చట్టసభల్లో, మంత్రివర్గంలో జిల్లా రాష్ట్రస్థాయి పదవుల్లో లేకపోవడం బాదకరమైన విషయమని, వారు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఇప్పటివరకు బీసీలకు అవకాశం కల్పించలేదు కావున బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతున్నారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్వ రంగారెడ్డి జిల్లాలో మంత్రి పదవి ఇవ్వడానికి బీసీ ఎమ్మెల్యేలు లేని పక్షంలో ఎవరైనా అర్హులైన బీసీలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవిని కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించాలని ఆయన అన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు పదవుల కోసం రాజకీయ పార్టీలను అడుక్కోవడం మానేసి జనాభా ప్రాతిపదికన ఎన్నికలు ఏవైనా తమ ఓట్లను తమ బీసీ అభ్యర్థులకే వేసుకుని బీసీ నాయకుల ప్రాతినిథ్యాన్ని చట్టసభల్లో పెంచి రాజ్యాధికార సాధన దిశగా ప్రతి బీసీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మల్కాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పరిగి.అశోక్ ప్రధాన కార్యదర్శి కోస్గి శివకుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా మద్దూరు చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా దామోదర్, కోశాధికారిగా మద్దూర్ గోవర్ధన్, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గా భాను ప్రకాష్, ప్రవీణ్ కుమార్,పవన్, సలహాదారులుగా అశోక్, కుమార్, రమేష్, వెంకటయ్య, శివ,విష్ణు,సంతోష్,రమేష్, నర్సింలు,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



# యూట్యూబ్ ఛానల్ యజమానిపై దాడి

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రముఖ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న వ్యక్తిపై 45 మంది దాడి చేసిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో గిరీష్ దారమోని చిత్రగుప్తా యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాడు. బుధవారం 45 మంది అతడి కార్యాలయానికి వచ్చి ఫర్నీచర్ ధ్వంసం చేసి అతడిపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. మిగతా 40 మంది కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. గీతాంజలి సినిమాలో ఉన్న నందికొండ వాగుల్లో పాటని వక్రీకరించి పాడాడని బీజేపీ శ్రేణుల ఆరోపణలు చేస్తున్నారు. బండి సంజయ్‌ను బీజేపీ కార్యాకర్తలను ఉద్దేశించి పాట ఉందని అందుకే దాడి జరిగినట్లు బావిస్తున్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్

**కోదాడ ఏప్రిల్ 02 ( క్రైమ్ మిర్రర్):** ఈరోజు ఉదయం కోదాడ బస్టాండ్లో 10 గంటలకు నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన G.మహేష్ అనే ప్రయాణికుడు ఖమ్మం వెళ్లడానికి ఆర్టీసీ బస్టాండ్ కు వచ్చి బస్సు కొరకు వేచిచూసే క్రమంలో బస్టాండ్ లో తన బ్యాగ్ ని మర్చిపోయాడు. దీనిలో 4500/- నగదు, చార్జర్, సామాను ఉన్నవి. అట్టి లగేజీని ఆర్టీసీ కంట్రోలర్ కనుగొని భద్రపరచడం జరిగింది. సాయంత్రం సదరు వ్యక్తి లగేజీ కొరకు వచ్చి కంట్రోలర్ ని అడుగగా నిర్ధారించుకొని బస్టాండ్ లొ డ్యూటీ లొ ఉన్న కానిస్టేబుల్ సమక్షంలో సదరు ప్రయాణికునికి అందజేశారు. దీనికి కోదాడ డిపో యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ఆన్ డ్యూటీ కంట్రోలర్ G v స్వామి, adc ను డిపో మేనేజర్ B. శ్రీనివాసరావు గారు అభినందించారు.





ఈరోజు కులకచర్ల మండల కేంద్రంలో""" సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్""వర్ధంతి సందర్భంగా మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ,"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ "విగ్రహం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది అలాగే ,"బిసి వర్గీకరణ బిల్లు" పార్లమెంటులో అమలు పరిచాలని కులకచల్ల మండలగౌడ సంఘం డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ మాలే నారాయణ గౌడ్ మాలే వెంకటయ్య గౌడ్ దళిత సంఘాల నాయకులు నాగని వెంకట్రాములు విజయ్ గౌడ్ కుమార్ గౌడ్ రామచంద్రయ్య గౌడ్ అమృతయ్యా గౌడ్ అశోక్ గౌడ్ వెంకటేష్ గౌడ్ పెంటయ్య గౌడ్ వెంకటయ్య గౌడ్ గౌడ సంఘము నాయకులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# పోలీస్ శాఖ ఆధ్వర్యములో ఈనెల 5 న మెగా జాబ్ మేళా

**యువతి యువకులకు అద్భుత అవకాశం**

**ఎస్సై ఇరుగు రవి కుమార్**

**స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు నమోదు చేసుకోవాలి**

మునుగోడు క్రైమ్ మిర్రర్ : నిరుద్యోగ యువతీ యువకులు అద్భుత అవకాశం ఉపయోగించుకోవాలి అని మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ కోరారు..నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యములో యువతేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5 న శనివారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేలా ను నిర్వహించడం జరుగుతుంది అని మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. అర్హతలు పదవతరగతి ,ఇంటర్, డిప్లమా,ఫార్మసీ,డిగ్రీ,ఇంజనీరింగ్,పీజీ స్థాయి విద్యార్దులు,18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారు తమ వివిరాలను పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని సూచించారు..జాబ్ మేళా లో 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.అర్హతలను బట్టి కనీసం 13000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని,యువతి యువకులు ఈ అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు..



# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా సమస్యలను తెలుసుకోని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం తులీప్ గార్డెన్స్, ఫ్రెండ్స్ కాలనీలలో ఫస్ట్ లైన్, జైహింద్ నగర్ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పార్క్లో పిల్లలు ఆడుకునే, పెద్దలు జిమ్ చేసే పరికరాలు దెబ్బతిన్నాయన్నారు. వాటి సంరక్షణ బాధ్యత ఉన్న మున్సిపల్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజా నాయకులు వారి సంబంధితుల అండదండలతో మున్సిపల్ చట్టాన్ని తుంగలో తొక్కి యద్ధేశ్చగా ఇష్టం ఉన్నన్ని అంతస్తులు కడుతున్నా అడిగే నాధుడు కరువైయ్యాడన్నారు. లాలమ్మ గార్డెన్స్ నుంచి ఫ్రెండ్స్ కాలనీ వైపు నుంచి తులిప్ గార్డెన్ గుండా వెళ్లే రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనదారులు అతివేగంగా వెళ్తున్న కారణంగా యాక్సిడెంట్స్లు జరుగుతున్నాయన్నారు. స్పీడ్ బ్రేకర్లు వేయించాలన్నారు. కొన్ని చోట్ల బోర్లు ఎండపోయిన కారణంగా కేవలం హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి నీటిపై ఆధారపడిన కారణంగా వారు సరిపడ నీళ్లు వదలక పోవడం వల్ల ఎక్కువగా ట్యాంకర్ల మీద ఆధారపడడంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్యకాలంలోనే కొత్త డ్రైనేజీ లైన్ వేసినప్పటికి తరచు డ్రైనేజీ సమస్య వస్తుందని వాపోయారు. ఫ్రెండ్స్ కాలనీ రోడ్డు నుంచి తులిప్ గార్డెన్ రోడ్డు ప్రవేశం ప్రాంతంలో గుంతలమయం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. అలాగే ఫ్రెండ్స్ కాలనీ ఫస్ట్ రోడ్డు డ్రైనేజీ పైపులైన్ కారణంగా రోడ్డు పునర్నిర్మాణం జరగలేదు. పైపులైన్ రోడ్డు నుంచి జైహింద్నగర్ వెళ్లే ప్రవేశం వద్ద రోడ్డు గుంతలమయంగా ఉందని తెలిపారు. సమస్యలను మణికొండ మున్సిపలిటీ, హైదరాబాద్ వాటర్ వర్క్స్ పరిగణలోకి తీసుకోని స్పందించి స్థానికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్,ప్రధాన కార్యదర్శి గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేందర్ రెడ్డి, సంగం శ్రీకాంత్, మాలాద్రి నాయుడు, బుద్దోలు బాబు,సుమనలిని, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి,గోరుకంటి విట్టల్,యాలాల కిరణ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.








## ప్రజానాట్యమండలి, జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజానాట్యమండలి, జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆనందంగా జీవించాలని, జీవితంలో ఉన్నత స్థాయిలో, ఉండాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్**



గండిపేట్(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్ అన్నారు. మైలార్దేవ్పల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప లక్ష్మీగూడ ప్రాంతానికి చెందిన మామిడి ఎల్లయ్యకు సీఎం సహాయ నిధి నుంచి 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు తనవంతు బాధ్యతగా ముందుకు సాగుతున్నానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకున్న వెంటనే సీఎం సహాయ నిధి అందేలా చొరవ తీసుకుంటున్నానన్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనేక మందికి సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని రానున్న రోజుల్లో మరింత మందికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ**

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వెంకం భావి తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ రాజు- వసంత కూతురు వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.మీ లాంటి నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాలాంటి వారి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని పేర్కొన్నారు.





## సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి అర్పించిన గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్): సామాజిక ఉద్యమకారుడిగా బహుజనుల హక్కుల కోసం పోరాడిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కిందని గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల చిమిర్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తి గోల్కొండ కోటలో హస్తగతం చేసుకుని, ముస్లిం రాజును నేల నాకించి పాలన చేసిన మొనగాడు సర్దార్ సర్వార్ పాపన్న అన్నారు. మొగలాయిా పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం అన్నారు. పీడిత వర్గ పోరాట యోధుడు, గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడు అని అతని వీరత్వాన్ని గుర్తు చేశారు మొదటి బహుజన నాయకుడు, 21 కోటలు కట్టి బహుజన రాజ్యం విముక్తి చేసిన మొట్టమొదటి స్వతంత్ర రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో.గౌడ సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మొగుదాల స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు సుర్వి చిన్న వెంకటేశం గౌడ్, ముప్పిడి జంగయ్య బొడిగ పెద్ద అంజయ్య, సురివి కృష్ణయ్య, మోగదాల యాదయ్య, మొగుదాల కృష్ణయ్య, సురవి కిరణ్, సుర్వి నరేష్, మోగుదాల సురేష్ , కిరణ్ ఎల్ఐసి,నర్సింహా, జంగయ్య, సత్తయ్య, స్వామి, అరవింద్.




## సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నేటి సమాజంలో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలపై కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు బుధవారం పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బండ వెలికిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు కుల్కచర్ల మండల కేంద్రంలోని యువకులకు సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు.ఈ మధ్యకాలంలో వాడుతున్నటువంటి మొబైల్ ఫోన్ దొంగతనం గాని పరోక్షంగా గాని పోగొట్టుకున్నట్లైతే పోలీస్ స్టేషన్లో అయినా సంబంధిత బ్యాంకు గాని కస్టమర్ కేర్ ద్వారానైనా సంప్రదించి తాత్కాలికముగా అకౌంట్లు బ్లాక్ చేయించవలెనని వారు సూచించారు. కుల్కచర్ల మండలంలోని చాలామంది సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడి డబ్బులు పోగొట్టుకున్న వారు ఎంతోమంది ఉన్నారని వారు గుర్తు చేశారు.ఇలాంటి సంఘటనలు జరిగినా వెంటనే 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయవలెనని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాజా, బండవెల్లికిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి,హెూంగార్డులు శేఖర్ మొగులయ్య పోలీస్ కానిస్టేబుల్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రి చిత్ర లేఖనంపై బాబు సంతకం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజముండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, 'అమరావతి' అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి తన కుంచెతో రంగులు వేశారు . ఆయన పాల్గొనడం రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వానికి కలిగి ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎన్డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్ తేజస్విని అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు–, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు. చిత్రాన్ని వేస్తున్న సమయంలో, చిన్నతనంలో చివరిసారి చిత్రలేఖనం చేసిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ, మళ్ళీ ఆ అనుభూతిని పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. తేజస్వి మాట్లాడుతూ, కళాకారులకు ఇది బంగారు యుగం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కళలు, సాంస్కృతిక వారసత్వానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

### అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి ఛైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎం చంద్రబాబును కలిశారు.

# క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

- సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్ధాలు
- తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
- స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
- స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే

అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఆదాయ పన్ను కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా? ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు. చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు.. కానీ, కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వంకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. ఇక, మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సమావేశంలో వ్యాఖ్యానించారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని.. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను అన్నారు. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్.. మరో 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైయస్సార్‌సీపీ గెలిచింది.. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు... వారికి సంఖ్యాబలం లేనే లేదు. కానీ, భయాందోళనల మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు అని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ, అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజం ఇది ధర్మమేనా? న్యాయమేనా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. ఈ 11 నెలల కాలంలో ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. 143 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు..

వైయస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం.. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది అన్నారు జగన్.. ఇప్పుడు ప్రజల్లోకి కార్యకర్తలను పంపే పరిస్థితి చంద్రబాబుకు లేదు.

## ముస్లింల సంక్షేమానికి వక్ఫ్ ఆస్తులు

### వక్ఫ్ సవరణకు మద్దతు ఇచ్చిన టిడిపి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా ముస్లింల సంక్షేమానికి వినియోగించాలన్నదే తమ డిమాండ్ అని తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో టీడీపీ ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. వక్ఫ్ కు రూ. 1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు. ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు 14 సవరణలతో వచ్చిందని.. తమ పార్టీ మూడు సూచనలు ఇచ్చిందన్నారు. ముస్లింల ప్రయోజనాలను కాపాడే మూడు సూచనలను ఆమోదించారన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు కూర్పును నిర్ణయించడానికి, నియమాలను రూపొందించ డానికి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ ఇవ్వాలని తాము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తాము వక్ఫ్ సవరణ బిల్లును మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

### ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

#### ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టీడీపీ – జనసేన – బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయని, అది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన.. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.. సోము వీర్రాజు చేతమండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. అలాగే ఇతర ఎమ్మెల్సీలు కూడా ప్రమాణం చేశారు. వీరికి మండలి నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. అనంతరం మీడియాతో మాటా డిన సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీ ముఖచిత్రాన్ని అభివృద్ధి రూపంలో మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో ఉన్నారని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే యాదవుల అభ్యున్నతి

### యాదవ కార్పొరేషన్ కార్యక్రమంలో మంత్రులు



**విజయవాడ (క్రైమ్ మిర్రర్):** మా ప్రభుత్వంతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు.. యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు- సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు. యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు- అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు- పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటు-న్నట్లు- మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.

## కొడాలి నానికి బైపాస్ సర్జరీ

### ఆరోగ్యం నిలకడగానే ఉందన్న వైద్యులు

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు- గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు- తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

### కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం

### లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

**రాయపూర్,(క్రైమ్ మిర్రర్):** తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్దంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు.

## కాకాణి కోసం పోలీసుల వేట

### హైదరాబాద్‌కు ఎపి పోలీసుల రాక

### బంధువులకు నోటీసులు ఇచ్చి తిరుగు పయనం



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధ రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు- ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీ-సులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి దుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రమమైనింగ్‌కు సంబంధించి రెండు సార్లు కాకాణికి పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. నిన్న (మంగళవారం) మాజీ మంత్రి విచారణకు రావాల్సి ఉంది. అయితే నిన్నటి విచారణకు కాకాణి గైర్హాజరయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఏపీ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. హైదరాబాద్‌లో కాకాణికి మూడు నివాసాలు ఉన్నాయి. ఎస్ఆర్‌నగర్‌లోని నివాసానికి నెల్లూరు జిల్లా కావలి సీఐతో పాటు మనుబోలు ఎస్ఐ, సిబ్బంది వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు పోలీసులు కాకాణిని కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలుస్తోంది.పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు రాగా.. తప్పించుకుని తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. వివిధ రకాలుగా పోలీసులు ఆయన తప్పుదోవపట్టిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆయన బంధువులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృషి హర్షనీయం



గండిపేట్(క్రైం మిర్రర్): విద్యా, ఉద్యోగంలో బీసీలకు 42 శాతం రిజరేవషన్లను కల్పించడంలో అసెంబ్లీలో ప్రధాన పాత్ర పోషించి, పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టడానికి ఢిల్లీకి వెళ్లి బీసీల తరపున తనవంతు ప్రత్యేక పాత్ర పోషిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కృషి హర్షనీయమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీలు రిజర్వేషన్ల దృష్యా వెనుకబడి ఉన్నారన్నారు. వారి కోసం ప్రత్యేక చోరవ తసీఉకోని ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి తనవంతు బాధ్యతగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాలో సైతం తన గళాన్ని వినిపించి బీసీలకు న్యాయం చేయడంలో ఎమ్మెల్యే చేసే సేవ మరువలేనిదన్నారు. త్వరలోనే పార్లమెంట్‌లో కూడా ఈ బిల్లు ఆమోదం పొంది బీసీలకు తగు న్యాయం జరగాలని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి నిరుద్యోగులు ధరఖాస్తులు చేసుకోవాలి



గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులంతా ధరఖాస్తు చేసుకోవాలని డీపీవో స్వాతి తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో బుధవారం నిరుద్యోగుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ రుణాలు అందిస్తుందన్నారు. సొంత ప్రయోజనాలతో వ్యాపారలు చేసుకునేందుకు నాలుగు లక్షల వరకు రుణాలు అందించనుందన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానాలు అందజేస్తున్న కమిటీ సభ్యులు



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం పలువురు నాయకులను కలిసి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, మహనీయుల జయంతి మాజీ అధ్యక్షురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వనం నర్సింహ్మామాదిగ, బీజేపీ నాయకుడు తలారి అశోక్, తలారి శ్రీరాములు, పత్తి రాజులను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వ్యవస్తాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, పీర్లగూడెం వెంకటస్వామి, ఆదదిరాల రవికుమార్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ పెంచాలి




చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాలు రిజర్వేషన్ పెంపు కోసం ధర్నా చేస్తున్న విషయం విధితమే.రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చాలని ఢిల్లీలో డిమాండ్ చేశారు.ఈ మహా ధర్నాలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ సైతం పాల్గొని బీసీల హక్కు అమలుకై గళమెత్తారు.

# బెంగళూరుకు సిరాజ్ షాక్





### 3 వికెట్లతో మెరిసిన గుజరాత్ టైటాన్స్ పేసర్

### రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు తొలి ఓటమి

### 8 వికెట్లతో నెగ్గిన గిల్ బృందం

**ఏడేళ్ల పాటు బెంగళూరు ఫ్రాంఛైజీకి ప్రాతినిధ్యం వహించిన మొహమ్మద్ సిరాజ్... తొలిసారి ఆ జట్టుకు ప్రత్యర్థిగా ఆడుతూ నిప్పులు చెరిగాడు. గుజరాత్ టైటాన్స్ తరఫున తన పాత సహచరులపై బుల్లెట్ బంతులతో ప్రతాపం చూపాడు. ఫలితంగా ఐపీఎల్‌లో టైటాన్స్ రెండో విజయం నమోదు చేసుకోగా... రెండు విజయాల తర్వాత బెంగళూరుకు తొలి ఓటమి ఎదురైంది.**

**సిరాజ్ ధాటికి ఓ మాదిరి స్కోరుకే పరిమితమైన బెంగళూరు జట్టు... ఆ తర్వాత బౌలింగ్‌లో కూడా ఎలాంటి మెరుపులు లేకుండా ఓటమిని ఆహ్వానించింది. బ్యాటింగ్‌లో బట్లర్ మెరుపు ఇన్నింగ్స్‌తో మరో 13 బంతులు మిగిలుండగానే గుజరాత్ గెలుపొందింది.**

బెంగళూరు: వరుస విజయాలతో జోరుమీదున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కు ఐపీఎల్ 18వ సీజన్‌లో తొలి ఓటమి ఎదురైంది. మొదటి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన బెంగళూరు... బుధవారం జరిగిన పోరులో 8 వికెట్ల తేడాతో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి పాలైంది. గత సీజన్ వరకు ఆర్‌సీబీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్‌కు చెందిన మొహమ్మద్ సిరాజ్ (3/19) గుజరాత్ టైటాన్స్ తరఫున చెలరేగిపోగా... అతడి బౌలింగ్‌ను ఆడలేక బెంగళూరు ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. మొదట బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. లివింగ్‌స్టోన్ (40 బంతుల్లో 54బీ 1 ఫోర్, 5 సిక్స్‌లు) అర్ధశతకం సాధించగా... జితేశ్ శర్మ (33బీ 5 ఫోర్లు, 1 సిక్స్), టిమ్ డేవిడ్ (18 బంతుల్లో 32బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (7), దేవదత్ పడిక్కల్ (4) కెప్టెన్ రజత్ పాటీదార్ (12), ఫిల్ సాల్ట్ (14), కృనాల్ పాండ్యా (5) విఫలమయ్యారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సిరాజ్ 3 వికెట్లు, సాయికిషోర్ 2 వికెట్లు పడగొట్టారు.

అనంతరం లక్ష్యఛేదనలో గుజరాత్ 17.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. బట్లర్ (39 బంతుల్లో 73 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (36 బంతుల్లో 49బీ 7 ఫోర్లు, 1 సిక్స్), రూథర్‌ఫోర్డ్ (18 బంతుల్లో 30 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించారు.

**సూపర్ సిరాజ్...**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు శుభారంభం దక్కలేదు. అర్షద్ ఖాన్ వేసిన రెండో ఓవర్‌లో అనవసర షాట్‌కు యత్నించిన కోహ్లి ఫైన్ లెగ్‌లో ప్రసిధ్ చేతికి చిక్కాడు. దీంతో చిన్నస్వామి స్టేడియంలో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. తదుపరి ఓవర్‌లో పడిక్కల్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన సిరాజ్ టైటాన్స్ ఆనందాన్ని రెట్టింపు చేశాడు. ఇక కొన్ని మంచి షాట్లు ఆడిన సాల్ట్‌ను కూడా సిరాజ్ బుట్టలో వేసుకున్నాడు. ఈ మధ్య పాటీదార్‌ను ఇషాంత్ శర్మ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో... బెంగళూరు జట్టు 42 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో జితేశ్ శర్మ, లివింగ్‌స్టోన్... చివర్లో డేవిడ్ ధాటిగా ఆడారు. 15 ఓవర్లు ముగిసేసరికి 105/6తో ఉన్న ఆర్‌సీబీ... చివరి 5 ఓవర్లలో 64 పరుగులు జోడించింది. రషీద్ ఖాన్ వేసిన 18వ ఓవర్లో 3 సిక్స్‌లు బాదిన లివింగ్‌స్టోన్‌ను తదుపరి ఓవర్‌లో సిరాజ్ అవుట్ చేశాడు. చివరి ఓవర్‌లో డేవిడ్ 4, 6, 4 కొట్టడంతో బెంగళూరు ఆ మాత్రం స్కోరు చేసింది.

**అలవోకగా...**

ఛేదనలో గుజరాత్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురుకాలేదు. లక్ష్యం చిన్నది కావడంతో ఆ జట్టు ఆడుతూ పాడుతూ ముందుకు సాగింది. బ్యాటింగ్‌లో భారీ స్కోరు చేయలేకపోయిన ఆర్‌సీబీ... బౌలింగ్‌లోనూ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (14) త్వరగానే అవుటైనా... మరో ఓపెనర్ సాయి సుదర్శన్‌తో కలిసి బట్లర్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలతో చెలరేగిన ఈ జంట రెండో వికెట్‌కు 47 బంతుల్లో 75 పరుగులు జతచేసింది. అనంతరం సుదర్శన్ అవుట్ కాగా... రూథర్‌ఫోర్డ్‌తో కలిసి బట్లర్ మూడో వికెట్‌కు 32 బంతుల్లోనే 63 పరుగులు జోడించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.